[redacted] 1 SEP 2020 ANDHRA JYOTHI



యానాంలో.. ఆకాశం రంగులద్దుకుంది..ఎరుపు, కాషాయ రంగులతో కాంతులీనింది. అద్భుతమైన ఆ దృశ్యాలు ఆకట్టుకున్నాయి.

## కొవిడ్ బాధితులకు మల్లాడి పరామర్శ



యానాం, ఆగస్టు 31: కొవిడ్ బాధితులను ఆరోగ్య శాఖమంత్రి మల్లాడి కృష్ణారావు పరామర్శించారు. యానాంలో కరోనా నియంత్రణకు చేపడుతున్న చర్యలపై మల్లాడి సోమవారం ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం యానాం ప్రభుత్వాసుపత్రిలో వసతులు పరిశీలించి, అధికారులకు సూచనలు చేశారు. ప్రభుత్వాసుపత్రి, మెట్టకుర్రు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, హోం ఐసోలేషన్‌లో ఉన్న బాధితులను పీపీఈ కిట్ ధరించి పరామర్శించారు. అందుతున్న సౌకర్యాలు అడిగి తెలుసుకున్నారు.

[redacted] ENADU

1 SEP 2020

**యానాం:** కరోనా నేపథ్యంలో ఒప్పంద, తాత్కాలిక ఉద్యోగులకు గతంలో ఇచ్చిన హామీ మేరకు వేతనాలు, ఉద్యోగాలు క్రమబద్ధీకరణ చేయాలని పుదుచ్చేరి హెల్త్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ కార్యదర్శి మునిసామి డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం పుదుచ్చేరిలో ఆందోళన చేశారు.

**యానాం:** యానాంలో సోమవారం 43 మందికి పాజిటివ్ వచ్చిందని ఆరోగ్యశాఖాధికారులు తెలిపారు.

**యానాం:** కరోనాతో ఇళ్ల వద్ద చికిత్స పొందుతున్నవారికి మంగళవారం నుంచి యానాం వృద్ధాశ్రమం ద్వారా అవసరమైన పౌష్టికాహారం, భోజనం సరఫరా చేస్తామని ఆరోగ్యశాఖామంత్రి మల్లాడి కృష్ణారావు తెలిపారు.

01 SEP 2020
SAKSHI

# హోమ్ ఐసోలేషన్ రోగులకు మంత్రి మల్లాడి పరామర్శ

యానాం: నియోజకవర్గ పరిధిలో కరోనా కేసులు పెరుగుతున్నందున ప్రజలందరూ ప్రభుత్వం చెబుతున్న జాగ్రత్తలను కచ్చితంగా పాటించాలని పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు విజ్ఞప్తి చేశారు. కరోనా బారిన పడి, హోమ్ ఐసోలేషన్‌లో ఉన్న రోగులను ఆయన సోమవారం పరామర్శించారు. వారి ఇళ్లను నేరుగా సందర్శించి, వారికి అందుతున్న వైద్యం తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోగులకు మంచి పౌష్టికాహారం, మందులు పంపిణీ చేస్తున్నామని, ఎప్పటికప్పుడు వైద్యాధికారులతో మాట్లాడుతూ, పుదుచ్చేరి, మాహే, కారైకల్, యానాం ప్రాంతాల్లోని ఆస్పత్రుల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని వివరించారు. అంతకుముందు ఆర్‌ఏఓ కార్యాలయంలో ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఏఓ శివరాజ్ మీనా, జీజీహెచ్ డీడీ కె.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



హోమ్ ఐసోలేషన్ రోగుల పరామర్శకు వెళ్లిన మంత్రి మల్లాడి కృష్ణారావు

# సార్.. సార్..!

ఎవరి బాధ్యతను వారు విస్మరించినపుడు వేరొకరి చేత ఆ బాధ్యతను గుర్తు చేయించుకోవలసిన దుస్థితి వస్తుంది. గుర్తు చేసినా వాళ్లు ఆ బాధ్యతను చేతుల్లోకి తీసుకోక పోతుంటే?! మల్లాది కృష్ణారావు గారు ఏం చేశారో చూడండి. ఆయన మన తెలుగు వారు. పుదుచ్చేరిలో కీలకమైన వ్యక్తిగా పెద్ద స్థానంలో ఉన్నారు. శనివారం ఆయన ఇన్‌స్పెక్షన్‌కి వెళ్లారు. కోవిడ్ ఇన్‌స్పెక్షన్. ఎక్కడంటే.. 'ఇందిరా గాంధీ గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ లో. పేషెంట్‌లను పలకరించారు. ఏ పడక దగ్గరకు వెళ్లినా ఒకటే కంప్లయింట్. 'టాయిలెట్స్ శుభ్రంగా ఉండటం లేదు సర్' అని. ఆసుపత్రి అధికారులను పిలిపించడం, వాళ్లు పరుగున రావడం



టాయ్‌లెట్ క్లీన్ చేస్తున్న మల్లాది కృష్ణారావు

ఏం లేదు. వాళ్లు ఆయన పక్కన లేకుంటే కదా! 'ఏమిటిది?' అన్నట్లు వాళ్ల వైపు చూశారు కృష్ణారావు. ఆ వెంటనే చట్టాన్ని తన చేతుల్లోకి తీసుకున్నారు. చట్టం అంటే.. చీపురు, నీళ్ల బకెట్, క్లీనింగ్ లిక్విడ్స్! నేరుగా అక్కడి ఒక టాయిలెట్ గదికి వెళ్లి క్లీన్ చెయ్యడం మొదలు పెట్టారు!! 'సార్.. సార్..' అంటున్నా ఆగలేదు. ఎవరి పని వారు చెయ్యకపోతుంటే 'ఎందుకు చెయ్యరు?' అని నిలదీసి చేయించడం ఒక పద్ధతి. అయితే ఎంత నిలదీసినా కదలని ఉచ్ఛస్థితి లోకి వచ్చేసిన వాళ్లు ఉంటారు. వాళ్ల చేత ఐక్యరాజ్యసమితి కూడా పని చేయించలేదు. ఇక కృష్ణారావు గారెంత? ఆఫ్టార్ల్ ఆరోగ్యశాఖ మంత్రి. శుభ్రతే దైవం అంటారు. వృత్తిని దైవంలా భావించని వారి కారణంగానే దైవానికి భూమి మీద శుభ్రమైన చోటు లేకుండా పోతోంది.



మల్లాది కృష్ణారావు